విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 22, డిసెంబర్ 2022

బెలుం గుహల నందు వసతి భవనం ఏర్పాటు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుం గుహలు నందు రాంకో సిమెంట్ పరిశ్రమ వారు నిర్మించిన వసతి భవనం పర్యాటకులకు అందుబాటులోకి వచ్చింది. పర్యటకుల కోసం రు 85.05లక్షలతో నిర్మించిన నూతన విశ్రాంతి భవనాన్ని

రాంకో ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజు,ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ డివి చంద్రమౌళి బుధవారం ప్రారంభించారు. రాంకో ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజు మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆయా గ్రామాలలో మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు అభివృద్ధికి చేయూతను అందిస్తున్నామని తెలిపారు.టూరిజం కార్పొరేషన్ వినతి మేరకు సందర్శకులకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన వసతి భవనాన్ని నిర్మించామన్నారు. షాపుల కొరకు నాలుగు గదులతో పాటు, పర్యాటకులు కూర్చునేలా స్థలం, స్త్రీ పురుషులకు వేరువేరుగా టాయిలెట్ సదుపాయం, విభిన్న ప్రతిభావంతులు కూడా ఉపయోగపడేలా ఈ టాయిలెట్స్ ను నిర్మించామని తెలిపారు.అద్భుత గృహాలుగా పేరుపొందిన బెలూన్ గుహలను వీక్షించడానికి విదేశీయులతోపాటు ఆయా రాష్ట్రాల పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. పర్యాటకులకు తగిన వసతి కల్పనకు రాంకో పరిశ్రమ తరపున విశ్రాంతి భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీని ద్వారా ఈ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం టూరిజం కార్పొరేషన్ అధికారులు రెడ్డి నాగరాజును ఘనంగా సన్మానించారు. గుహల మేనేజర్ అమర్నాథ్ రెడ్డి, సిబ్బంది గోవర్ధన్, వెంకటరెడ్డి, శ్రీను, భూపాల్,భాస్కర్ రెడ్డి,నాగరాజు, రాంకో అధికారులు రవికుమార్,శోభన్ బాబు,వంశీకృష్ణ పాల్గొన్నారు.

నారాయణ కళాశాల, స్కూల్స్ ఫీజుల దందాను అరికట్టాలి

విశాలాంధ్ర - నంద్యాల : నారాయణ కళాశాల, స్కూల్స్ ఫీజుల దందాను అరికట్టాలని నంద్యాల జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా

ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజ యుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి నారాయణ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల మాఫియాపై అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించడం జరిగిందని, నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఏజిఎంలు ఫీజుల కోసం విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నప్పటికీ, విద్యార్థులను చదువుల పేరుతో వత్తిడికి గురి చేస్తున్నప్పటికీ అర్ఐఓ ఎందుకు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రశ్నించారు.ఆ సంస్థలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరిం చారు. ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : గొర్రెలు, మేకలు పెంపకం దారులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యధికారి రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని హరివరం వైద్యశాలలో పారుడు వ్యాధి సోకకుండా ముందస్తుగా పిపిఆర్ వ్యాక్సిన్ ను 100 గొర్రెలు, మేకలకు వేశారు.నాలుగు నెలలు పైబడి ఉన్న ప్రతి గొర్రె, మేకకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. మండల వ్యాప్తంగా 15వేల మేకలు, గొర్రెలు ఉన్నాయని, దశలవారీగా అన్నింటికీ వ్యాక్సిన్ వేయనున్నట్లు వైద్యాధికారి స్పష్టం చేశారు.

కొట్రికె కుటుంబ ఎదుగుదలను ఓర్వలేక ఆరోపణలు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : కోట్రికె కుటుంబం రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొందరు పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ వైస్‌చైర్మన్ కోట్రికె హరికిషన్ అన్నారు. బుధవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓ పత్రికలో తనపై ఆలయ భూమి లీజుకిచ్చిన ఆరోపణలపై హరికిషన్ మాట్లాడుతూ తమ పూర్వీకుల కాలం నుండి కోట్రికె కుటుంబం అంటే పలువురికి సహాయం చేసిన కుటుం బంగానే

ప్రజలు చెప్పుకుం టున్నారు కాని ఎప్పుడు కూడా భూకబ్జాలు,స్థలాల ఆక్రమణ ఆరోపణలు తమ కుటుంబం పై లేవని తెలిపారు. కొత్త బుగ్గ రామలింగేశ్వర స్వామి భూమాన్యంలో సర్వే నంబరు 561 నందు 42.50 సెంట్లు భూమి ఉందని అందులో కొంత భాగం రోడ్డుకు, మరికొంత వ్యాపార సంబంధమైన ఇండస్ట్రీ వారికి ఇవ్వడం జరిగిందని, మరి కొంత భాగం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు మొక్కల పెంపకం కొరకు తాత్కాలిక ధర్మకర్తలకు నగదు చెల్లించి కొంత భూమిని వినియోగించుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుండా బుగ్గ రామేశ్వర దేవస్థానానికి చెందిన కొంత నగదు బ్యాంకు నందు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన సంబంధించిన బ్యాంక్ లావాదేవి పత్రాలను సమర్పించారు. కొట్రికే కుటుంబం పట్టణానికి నడిబొడ్డున విద్యార్థినుల సౌలభ్యం కోసం కోట్ల విలువైన బాలికోన్నత పాఠశాల కొరకు భూమిని ఇచ్చిన విషయాన్ని, రాముల దేవాలయం అభివృద్ధి కొరకు ఇటీవల లక్షల రూపాయలతో దుకాణ సముదాయాల నిర్మించడం జరిగిందని తెలిపారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎటువంటి అవినీతిని ప్రోత్సహించరని, స్థల ఆక్రమణల ఆరోపణలు,భూకబ్జాలు,దౌర్జన్యాలు చేసే విధానాన్ని మంత్రి సహించారని అన్నారు. కొట్రికె కుటుంబ సభ్యులు ఈర్లదిన్నె శ్రీధర్, విష్ణు చైతన్య, నాగరాజు, సురేష్ అమర్ పవన్, అనంత్, ఆలయ కమిటీ సభ్యులు నిచ్చెన మెట్ల శశిధర్ పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పాములపాడు : జీసస్ జీవితం అందరికీ ఆదర్శమని వెలుగు ఏపిఎం అనురాధ తెలిపారు, స్త్రీ శక్తి భవనంలో పొదుపు లీడర్లకు, పొదుపు మహిళలకు రెండు రోజుల శిక్షణ కార్యక్ర మంలో భాగంగా రెండో రోజు బుధ వారం శిక్షణలో ముందుగా క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ సంబరాలు నిర్వహించి కేక్‌ని కట్ చేశారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ జీసస్ ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. పొదుపు మహిళలకు శిక్షణలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వెలుగు ఏసీ పుల్లయ్య,యు. ఆర్‌డిఓ సుమిత్ర, సీసీలు,వీడియోస్,ఓబిరస్‌లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలో గల మహి ళా సమాఖ్య ఆఫీస్ నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హుస్సేన్ బి హాజర య్యారు. ఏపీఎం ప్రసాద్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక పాస్టర్ లూకా హాజరై క్రీస్తు జన్మదినానికి సంబంధించిన దైవిక సత్యాలను ఏసుక్రీస్తు ఈ లోకానికి రావడానికి ఆయన చూపిన శాంతి సమాధానం, ప్రేమ కలిగి జీవించాలన్నారు. అంతేకాకుండా క్రిస్మస్ అనగా

సంతోషాలు నింపే పండగ అని తెలియజేయడం జరిగినది. ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సరళమ్మ మాట్లాడుతూ అందరూ క్రిస్మస్ ని సంతోషంగా జరుపు కోవాలని ప్రతి ఇంటిలో సంతోషం కలగాలని కోరుకుంటూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సీసీలు పుల్లన్న, రఘురాం,బాలస్వామి రవికుమార్, ఆలీసమ్మ, అకౌంటెంట్ రమాదేవి, మండల సమాఖ్య ఓబీలు సంఘం ప్రతినిధులు వివోఏలు మహిళలు హాజరు కావడం జరిగినది.

విశాలాంధ్ర - పగిడాల : మండల కేంద్రమైన పగిడ్యాల వెలుగు కార్యాలయం నందు బుధవారం ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వ హించినట్లు వెలుగు ఏపిఎం శ్రీనివాసులు తెలిపారు. విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది అని అన్నారు. మహిళలు వ్యక్తిగతంగా కుటుంబ పరంగా, గ్రామపరంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామస్థాయిలో విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించాలని యాక్షన్ ప్లాన్ ను తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఎంపీడీవో వెంకటరమణ, ఈఓఆర్‌డి పుల్లయ్య, ఎంఈఓ సుభాన్, గ్రామ ఐక్యసంఘ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడులో సేవా భారతి కార్యాలయ ఆవరణలో నేషనల్ బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్

సంఘం మరియు బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు జరిగింది,కమిటీ గౌరవ అధ్యక్షులుగా బత్తుల సంజీవ రాయుడు, అధ్యక్షులుగా రాయపాటి మురళీమోహన్, కోఆర్డినేటర్ గా షర్ఫుద్దీన్ అలీ, ప్రధాన కార్యదర్శులుగా నాయి బ్రాహ్మణ సంఘం రమేష్, రాష్ట్ర దొమ్మర సంఘం దివాకర్, గౌడ్ సంఘం గాలి గౌడు, యాదవ సంఘం ముద్రగడ శ్రీనివాసరావు, బహుజన సమాజ్ పార్టీ స్వాములు,గాండ్ల సంఘం ప్రసాద్, క్షత్రియ సంఘం సుధీర్ కుమార్, మైనార్టీ సంఘం షేక్షావలి, మబ్బులు భాష, జంగం సంఘం శివన్న, పిచ్చిగుంట్ల సంఘం జంబులయ్య, గొల్ల సంఘం పుల్లయ్య పాల్గొన్నారు,ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సంజీవ రాయుడు, స్వాములు, రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేలు సమాజంలో నిరక్షరాస్యతతో మహిళలు ఉండకూడదని ప్రధానమైన ఉద్దేశ్యంతో మహిళలు కూడా చదువుకోవాలని ఒక మంచి ఉద్దేశంతో మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య అయిన సావిత్రిబాయిను ఉపాధ్యాయులుగా చేసి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబంలో ఉన్న మహిళలు మరియు వితంతువులు కూడా చదువుకోవాలని మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఈ దేశ ప్రజలకు నిరక్షరాశులకు చదువు చెప్పి వారిని చైతన్యం చేయడంలో ఆమె ప్రధాన భూమిక ప్రధాన పాత్ర పోషించిందని వారు తెలిపారు, మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు పాములపాడు మండల కేంద్రంలో నిర్మిస్తున్న సందర్భంగా అన్ని కులాలు అన్ని కుల సంఘాలు సహకరించవలసిందిగా వారు కోరారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ క్రాఫ్ తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వ్యవసాయ పథకాలు ప్రతి రైతుకు అందాలంటే ఈ కాపు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతి

రైతులకు తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద కమ్మలూరు గ్రామ పరిసరాలలో రబీ సీజన్లో రైతులు సాగుచేసిన వివిధ పంటలను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాఫ్ పంట నమోదును చేసుకోవాలని ఆమె అన్నారు. ఈమె వెంట గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్ రెడ్డి, పలువురు రైతులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర - అవుకు : అవుకు పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన హుస్సేన్ బాషా గత కొద్ది రోజులుగా కడుపు నొప్పి,పేగు సంబంధమైన వ్యాధితో బాధపడుతూ ఇబ్బంది పడేవారు.ఇటీవల ఆపరేషన్ చేయించుకోవడం తో అతని కుటుంబ పోషణకు, ఆరోగ్య పరిస్థితి మెరుగు కావడం కొరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి, సతీమణి బీసీ ఇందిరారెడ్డి, అతనికి ఆర్థిక సహాయం అందజేశారు.బాధిత కుటుంబసభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కారం కావాలంటే గ్రేటర్ రాయలసీమ ఏర్పాటుతోనే సాధ్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాయలసీమ సమస్యలు పరిష్కారం కావాలంటే గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం ఏర్పాటుతోనే పరిష్కారం అవుతాయని గ్రేటర్ రాయలసీమ నాయకులు, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 1979 లో శాసనసభ్యునిగా ఉన్నప్పటినుండి మన ప్రాంత అభివృద్ధి, మన ప్రాంతానికి రావాల్సిన నీటి వాటా కోసం పోరాడుతూనే ఉన్నానన్నారు. మన సీమ ప్రాంతానికి పూర్తిస్థాయిలో నీరు పొందాలంటే

సిద్దేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. ఆనాటి బ్రిటిష్ కాలంలోనే ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందన్నారు.. శ్రీ బాగ్ ఒడంబడిక ఒప్పందం అమలు కాక రాయలసీమకు రాజధాని, సాగునీటి విషయాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. శ్రీశైలం నీటి విషయంలో కూడా మనకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. శ్రీశైలం నీటిమట్టం 854 అడుగులు కొనసాగించాల్సి ఉన్నా ఇష్టానుసారంగా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం రాష్ట్రానికి 512 టిఎంసి నీటి వాటా ఉండగా ఇందులో గ్రేటర్ రాయలసీమకు దామాషా పద్ధతిన 350 టీఎంసీలు ఇవ్వాలన్నారు. 2014 విభజన సమయంలో కూడా తెలంగాణతోపాటు గ్రేటర్ రాయలసీమను ఏర్పాటు చేయాలని తాను డిమాండ్ చేయడం జరిగిందన్నారు. మన ప్రాంత వాసుల డిమాండ్‌ను తాను చట్టసభల్లో లేకపోవడంతోనే మనకు అన్యాయం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉంటూ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రులను నిల దీసిన చరిత్ర తన సొంతమన్నారు. గ్రేటర్ రాయలసీమ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కా రానికి వారి ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి వచ్చే పార్టీలను స్వాగతిస్తామని అన్నారు. ఒంగోలు, నెల్లూరు జిల్లాలతో కలిపి గ్రేటర్ రాయలసీమ ఏర్పాటుతోనే మన ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని గంగుల స్పష్టం చేశారు. నేను ప్రజల మనిషినని ప్రజల్లోనే ఉన్నానని వారి ఆకాంక్షల మేరకు వచ్చే ఎన్నికల్లో ఆటు అసెంబ్లీకి గాని, ఇటు పార్లమెంటు స్థానానికి గాని ఏ పార్టీ నుంచైనా బరిలో నిలుస్తానన్నారు. గ్రామగ్రామాల్లో తిరుగుతూ గ్రేటర్ రాయలసీమ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తానన్నారు. భారతదేశంలోనే అత్యంత సంపన్న రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామనే సంపూర్ణ ఆకాంక్ష తనకుందన్నారు. గంగుల తనయులు గంగుల ఫణి కృష్ణారెడ్డి, గంగుల భరత్ రెడ్డి,గంగుల ప్రహ్లాదరెడ్డి, అమర్ రెడ్డి, గొట్లూరు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నైపుణ్యతను పెంచుకోవాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : ఉపాధ్యాయులు నైపుణ్యతను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ, విద్యార్థులకు సరళమైన విధానంలో భోధించాలని డీఈఓ అనురాధ అన్నారు. బుధవారం సెయింట్ ఆన్స్ స్కూల్ నందు 9 రోజులుగా ట్రైనింగ్ ఆఫ్ క్లాస్ రూమ్

అబ్సర్వేషన్స్ బేస్డ్ ఆన్ టీచ్ టూల్ అనే అంశంపై ఎంఈఓ సోమశేఖర్ అధ్యక్షతన జరిగింది. చివరి రోజు డీఈఓ పాల్గొని శిక్షణకు హాజరైన ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు, సలహా లు ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా ఉపాధ్యాయులు,విద్యార్థులచే ప్రవర్తించే విధానంలో గుణాత్మక మార్పులు రావాలని, విద్యార్థులకు చక్కని క్రమ శిక్షణ, నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలనకు శ్రీకారం చుట్టాలని, విద్యార్థులు సబంధిత సబ్జెక్టులపై మక్కువ పెంచికునేలా సిద్దం చేయాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ది కపట ప్రేమ

విశాలాంధ్ర - నంద్యాల : బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ లపై వైసిపి అధినేత

జగన్ ది కపట ప్రేమ అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూఖ్, నంద్యాల టీడీపి ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా నంద్యాల మండలం అబాండం తాండాలో ఇదేమికర్మ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే భూమా అద్వర్యంలో నిర్వహించారు. భూమా, ఫరూఖ్ ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వంలో తాము మూడున్నర సంవత్సారాలు పడిన ఇబ్బందులను వివరించడంతో పాటుగా స్వతంత్రం సిద్ధించి 75 ఏళ్లకు పైబడిన తమకు పోలింగ్ బూత్ లేక ఇబ్బందులు పడ్డామని వివరించారు. స్పందించిన భూమా ఈ విషయంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళతానన్నారు. అనంతరం ఫరూఖ్, భూమా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ బిసి మైనారిటీలపై కపట ప్రేమ వొలకబోస్తోందని వారిపై అనేక దాడులకు పాల్పడుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ కుట్రలను గమనించి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని భూమా, ఫరూక్‌లు పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు దుమావత్ స్వామినాయక్, వినయ్, భాస్కర రెడ్డి, సుబ్బరాయుడు, శ్రీను పాల్గొన్నారు.

ఎగ్జిబిట్ పోటీలందు గురురాజా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు గల గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిట్ (షార్ట్ వీడియో) పోటీలందు రాష్ట్ర స్థాయిలో తృతీయ, స్పెషల్ జ్యూరి బహుమతులను సాధించినట్లుగా పాఠశాల డైరెక్టర్ వి.షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ జాతీయ

ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఎగ్జిట్ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా వి.మణిదీప్ రెడ్డి తృతీయ బహుమతి, భరద్వాజరెడ్డి స్పెషల్ జ్యూరీ బహుమతులను సాధించారు. విజయవాడ నగరంలోని గేట్ వే హోటల్ నందు స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ వారు నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ. చంద్రశేఖర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు జ్ఞాపికతో పాటు నగదు పారితోషకాన్ని అందజేసి విద్యార్థుల విజయాలను ప్రశంసించారనితెలిపారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన సైన్స్ టీచర్లు శివారెడ్డి, విజయ్ రాజ్ లను అభినందించారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తమకు రావాల్సిన జీతాలు చెల్లించాలంటు

అవుట్సోర్సింగ్, పారిశుద్ధ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రెండు నెలలు పూర్తి అయి, మూడో నెల గడిచినా కూడా ఇంతవరకు తమకు జీతాలు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టమస్ పండగ మూడు రోజులు మాత్రమే ఉందని ఇంతవరకు జీతాలు రాకపోవడంతో పండుగ పస్తులతో చేయవలసి వస్తుందన్నారు. ఈనెల 11వ తేదీన మాకు బకాయి పడ్డ వేతనాలను వెంటనే అందజేయాలని కమిషనర్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేసిన ఇంతవరకు తమకు జీతాలు రాలేదన్నారు. అధికారులు చెప్పిన ప్రకారమే తాము విధులు నిర్వహిస్తున్నామని,జీతాల విషయంలో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు జీతాలు చెల్లించాలని కార్మికులు కోరారు.

జాతీయ స్థాయి జట్టుకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర - చాగలమర్రి : బేస్ బాల్ క్రీడ అంటేనే కళ్లు మెదడుతో పాటు కాళ్లలో కూడా వేగం ఉండాలి. అలాంటి క్రీడలో బాలికలు అద్భుతంగా రాణిస్తున్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేస్ బాల్ జూనియర్స్ బాలిక జట్టుకు చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా మారింది. స్థానిక క్రీడా మైదానంలో బేస్ బాల్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య, ఉపాధ్యక్షులు మహబూబ్బాషా, పీడీ దాదాపీర్ల ఆధ్వర్యంలో జాతీయ జట్టు 16 మంది క్రీడాకారిణులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 26న కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్ర జట్టును విజేతలుగా నిలిపేందుకు అద్భుతంగా శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పొందుతున్న జాతీయ స్థాయి జట్టుపై 'విశాలాంధ్ర ప్రత్యేక కథనం ...ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక క్రీడా మైదానంలో అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. బేస్ బాల్ బాలికల జట్టులోని 16 మంది సభ్యులకు ఉదయాన్నే 5 గంటలకు లేపి 5కిలోమీటర్ల పరుగు నిర్వహిస్తున్నారు. అనంతరం ప్రాక్టీస్ ప్రారంభి స్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మైదానంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం .... షహనాజ్ : మాది చాగలమర్రి,తల్లిదండ్రులు ఉసేన్‌బాష,గౌసియా కూలీ చేస్తుంటారు. ఇంటర్ చదువుతున్నాను.ప్రస్తుతం శిక్షణ తీసుకుంటున్న జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివాను. పాఠశాల స్థాయిలో నాలుగు సార్లు రాష్ట్ర స్థాయిలో రాణించాను.అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే కసే నన్ను జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా చేసింది.ప్రస్తుతం పది రోజుల శిక్షణలో రోజు 8గంటల పాటు సాధనచేస్తున్నాను.

క్యాచ్ పట్టడంలో గుర్తింపు .... గీత : మాది కర్నూలు జిల్లా హోలహర్వి మండలం నెట్రవట్టి. ప్రస్తుతం10వ తరగతి చదువుతున్నాను. బేస్‌బాల్ క్రీడలో క్యాచ్‌లు పట్టడంలో గుర్తింపు సాధించాను.ఇప్పటికి నాలుగు సార్లు రాష్ట్ర స్థాయికి ఎంపికై పలు ప్రశంసాపత్రాలను పొందాను.ప్రతి మ్యాచ్‌లో ఐదు క్యాచ్‌లకు పైగా పడుతూ అందరిని ఆకట్టుకున్నాను. చాలా వేగంగా వచ్చే బంతిని గమనించి ఒంటిచేత్తో పట్టడం అంత ఈజీ కాదు. అందుకే రోజూ శిక్షణా సమయంలో మిగిలిన 15 మంది సభ్యులతో బాల్స్ వేయించుకొని క్యాచులు పట్టుకోవడం సాధన చేస్తుంటాను.అంతర్జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే లక్ష్యం.

వికలాంగుల పెన్షన్‌ను పెంచాలి

విశాలాంధ్ర - వెలుగోడు : నిత్యావసర వస్తువులు పెరిగినా,మా పెన్షన్ మాత్రం పెరగడం లేదని దివ్యాంగుల పెన్షన్ పెంచాలని అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రవూఫ్, ఇంతియాజ్ కోరారు. స్థానిక ఎంపిడిఓ అమానుల్లాకు బుధవారం వినతి పత్రం అందజేశారు. నంద్యాల జిల్లా నందు

40వేల దివ్యాంగులు ఉన్నారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు పెంచారు కానీ దివ్యాం గుల పెన్షన్ పెంచలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా ఎదో ఒక హామీ ఇవ్వాలని వికలాంగుల పెన్షన్ రూ6000లు, అర్హత కలిగిన వారికిఇంటి స్థలం ఇచ్చి,పక్కాగృహం మంజూరు చేయాలని కోరారు. నూరు ల్లామీన్,మొక్తరున్నిసా,ఎల్లమ్మ ,సుంకమ్మ, రహంతుల్లా,ఖలీల్ పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో మరియు పట్టణ కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్, ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డిసిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వేరు వేరుగా వైసిపి నాయకులు సీఎం వైయస్ జగన్ 50వ పుట్టినరోజు వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పట్టణంలోని స్థానిక రబ్బాని కాంప్లెక్స్ నందు రబ్బాని బ్రదర్స్ ఏర్పాటు చేసినటువంటి వేడుకలలో ఎమ్మెల్యే ఆర్థర్ పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకోవడం జరిగింది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పిలుపుమేరకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని మున్సిపల్ వార్డులలో కౌన్సిలర్ లు సీఎం జగన్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. స్థానిక జై కిసాన్ పార్క్ నందు సర్వమత ప్రార్థన లతో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి చైర్మన్ సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేయడం జరిగింది.స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు ఇరువర్గాల నాయ కులు పండ్లు, బెడ్లు, పాలు పంపిణీ చేయడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, రెండవ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకూర్మియా, తమ్మడపల్లివిక్టర్, కౌన్సిలర్లు లాలు ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్,చిన్నరాజు, మందాడి వాణి, రవీంద్రా రెడ్డి, అబ్దుల్ రావుఫ్, ఉండవల్లి ధర్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య, వైసిపి నాయకులు కోళ్లబాపురంవెంకటేశ్వర్లు,దామగట్ల రత్నం,బిజినవేముల మహేష్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి నాయకులు టెక్కె మార్కెట్ యార్డ్ నందు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ముఖ్యంగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, నంద్యాల మండలం జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ ,డాక్టర్ రాకేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయశేఖర్ రెడ్డి, సిద్దం శివరాం, వైఎస్ఆర్సిపి నాయకులు నెరవాటి సత్య నారాయణ, దాల్మిల్ అమీర్‌భాష, రెడ్ క్రాస్ దస్తగిరి, నంద్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి పెంచాలని విద్యార్థి యువజనసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షతన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోకి వినతి పత్రాన్ని అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని ముఖ్యమంత్రి జగన్ అడుగుతే నిరుద్యోగులు ఓటేసి గెలిపించారు. ఇప్పుడు నిరుద్యోగులకు కూడా నాలుగు సంవత్సరాల నుండి నోటిఫికేషన్ లేకపోవడంతో ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచాలని, భారీగా సిలబస్ ఉన్నందువల్ల పరీక్ష గడువు మూడు నెలలు పెంచాలని, ముఖ్యమంత్రి జన్మదిన రోజు అయినా సరే నిరుద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించి నిరుద్యోగులకు కూడా ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు కాబట్టి ఆయన చిత్రపటానికి వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం ఖాళీలన్నింటినీ కలిపి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల తర్వాత కేవలం 6100 కానిస్టేబుల్ 413 ఎస్సై పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాట తప్పను మడమ తిప్పనన్న ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం 6700 ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలు అంటే 20,100 కి పోస్టుల సంఖ్యను పెంచాలని అలాగే మహిళలు కేవలం సివిల్ ఎస్సై కు మాత్రమే అర్హులవుతారు ఏఆర్ ,ఫైర్ ,ఫారెస్ట్ ,జైలు వార్డెన్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ లో కలిపి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పి జీలు పీహెచ్‌డీలు డిగ్రీలు చదువుకొని సంవత్సరాలు తరబడి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు కేవలం కానిస్టేబుల్‌కి 24సంవత్సరాలు ఎస్ఐకి 27 సంవత్సరాలు ఉండడం వల్ల ఈరోజు 2.5 లక్షలమంది ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలకు అనర్హులుగా మారారని వారందరినీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయిన ఐదు సంవత్సరాల వయోపరిమితి పరీక్ష గడువు పెంచి అందరికీ అవకాశం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో నిరుద్యోగులు అందర్నీ కలుపుకొని రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా జిల్లా నాయకులు ప్రకాష్, నాయకులు రాము , దస్తగిరి ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్ కర్నూల్ మండల కార్యదర్శి అంజి నగర నాయకులు విజయ్ అబ్బు ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య, నగర నాయకులు రామచంద్ర, అంజి, శ్రీనివాసులు నిరుద్యోగ యువత నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు రక్షణ కాలినడక యాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో 16వ తేదీన ప్రారంభమైన రైతు రక్షణ కాలినడక యాత్ర 20వ తేదీన కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన మహా ధర్నాతో విజయవంతంగా ముగిసిన ఈ కార్యక్రమం విజయవంతం కావడా నికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నా మని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథ, పీ. రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక వర్షాలు, నకిలీపత్తివిత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,హంద్రీనీవాకు మార్చి చివరి వరకు సాగునీరు అందించాలని కోరుతూ సీపీఐ, ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో 16నుండి 20వరకు కాలినడక యాత్రి నిర్వహి ంచడం జరిగిందన్నారు.అనేక గ్రామాల లో మండల కేంద్రాలలో రైతులతో కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.రైతు రక్షణ కాలినడక యాత్రను ప్రతి గ్రామం రైతులు స్వాగతించి యాత్రలో పాల్గొన్న వారికి పూలమాలతో సన్మానించడం హారతి పట్టడం లాంటివి జరిగాయని రైతులే స్వచ్ఛందంగా యాత్రలో పాల్గొన్న వారికి భోజన వసతులు కల్పించడం జరిగి ందని తెలిపారు.సీపీఐ, రైతు సంఘం వారు చేస్తున్నందుకు గ్రామాలలోని రైతులు ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.రైతులు సామాన్య ప్రజలే కాకుండా టిడిపి, సిపిఎం, సిపిఐ న్యూ డెమోక్రసీ, రైతు కూలీ సంఘం, దళిత సంఘాలు గ్రామ గ్రామాల్లో స్వాగతం పలికాయని వారికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఐదు రోజులపాటు కాలినడక యాత్రలో పాల్గొని విప్లవ గేయాలు ఆలపించిన ప్రజానాట్యమండలి కళాకారులకు, సీపీఐ, జిల్లా కార్యవర్గ సభ్యులకు,సమితి సభ్యులకు,మండల కార్యదర్శులకు, రైతు సంఘం నాయకులకు, ఏఐఎస్ఎఫ్ ,ఏఐవైఎఫ్, ఏఐటీయూసీ మహిళా సమైక్య వారందరూ కృషి చేశారన్నారు. 20వ తేదీ మహా ధర్నాలో పాల్గొన్న వారందరికీవారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

108 వాహనంలో ప్రసవం

విశాలాంధ్ర - కోసిగి : మండల పరిధిలోని సాతనూరు గ్రామానికి చెందిన మహాదేవి అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు బుధవారం సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించే సమయంలోనే మార్గమధ్యలో రెండవ కాన్పులో అంబులెన్స్ లో మగ బిడ్డను జన్మనిచ్చింది. అంబులెన్స్ సిబ్బంది అయినా ఈఎంటి రామకృష్ణ , డ్రైవర్ దేవేంద్రను గ్రామస్తులు అభినందించారు.మెరుగైన వైద్యం కోసం స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు .తల్లి బిడ్డలు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

బందెల దొడ్డి కాదు ప్రభుత్వ హై స్కూల్

విశాలాంధ్ర - హొళగుంద : జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం

చెట్ల కింద చదు వులు చెప్పే స్థలంలో పశువుల సేద తీరాయి. పశువుల పక్కలోనే విద్యార్థులకు ఉపాధ్యాయులు చదువులను నేర్పారు. రెండున్నర కోట్ల రూపాయలతో నాడు నేడు పనులలో చక్కటైన హై స్కూల్ చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపించారు .హై స్కూలు రెండు గేట్లు తెరవడం వల్ల పశువులు యదేచ్ఛగా తిరుగుతున్నాయని దీనివల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగు తుందని ప్రజలు వాపోయారు. పశువులు విద్యార్థులను పొడుస్తే ప్రమాదం జరుగుతుందని,అలాగే పశువుల వల్ల మైదానం మైదానం అంతా పాడై పోతుందని దీనివల్ల విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రజలు వాపో యారు.హై స్కూల్లో పశువులు అధిక సంఖ్యలో విచ్చలవిడిగా తిరుగుతున్న మైదానంలో తిష్ట వేసి ఉన్నప్పటికీ వాటిని తోలే నాథుడు కరువయ్యారని ప్రజలు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని హై స్కూల్ మైదానంలో పశువులు రాకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని

ఎంపీపీ శ్రీవిద్య, జడ్పీటీసీ సభ్యులు రాజేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం పెద్దకడబూరులోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాల యంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించా లని కోరారు. చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాల న్నారు. అలాగే ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, నాయకులు రవిచంద్రా రెడ్డి, శివరామరెడ్డి, గజేంద్ర రెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకన్న, ముక్కరన్న, తిక్కన్న, అర్లప్ప, కేజీబీవీ ప్రత్యేక అధికారి చైతన్య స్రవంతి, పాఠశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఘనంగా దేవర ఉత్సవాలు

విశాలాంధ్ర- కౌతాళం రూరల్ : మండల పరిధిలోని బుధవారం కరణి, తిప్పలదొడ్డి, వల్లూరు, గుడికంబాలి, మరలి, నది చాగి, మేలిగనూరు, కాత్రికి గ్రామాలలో గ్రామ దేవత మారికాంబ దేవి ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే గ్రామ దేవత తమ తమ గ్రామాలకు కీడును, నష్టాలను దూరం చేయాలని, ప్రజలు, రైతులు ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని వానలు కురవాలి, పంటలు పండాలి అంటూ దున్నపోతు ను ఊరేగింపుగా తీసుకువచ్చి బలి ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు, రైతులు తమ తమ కోరికల మేరకు గొర్రెలను బలిచ్చి మొక్కు బడిని తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాలను, ప్రధాన వీధుల ను చిరు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా వైసీపీ జిల్లా కార్యదర్శి ప్రదీప్ రెడ్డి పాల్గొని పార్టీ కార్యకర్తలను, నాయకులను గ్రామ ప్రజలను ఉత్సాహపరిచారు. ప్రదీప్ రెడ్డి రాకతో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉల్లిగయ్య ఉత్సవాలలో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆత్రి గౌడ్, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ కమిటీ చైర్మన్ నాగరాజుగౌడ్, ఏకాంబరెడ్డి, ప్రహల్లాద చారి, మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, కౌతాళం గ్రామ సర్పంచ్ పాల్ దినాకర్, మాజీ సర్పంచ్ అవతారం,వడ్డే రాముడు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసెంబర్ నెలలో విశ్వవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డిసెంబర్ నెలలో విశ్వవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "క్రిస్మస్ హై-టీ "కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి అడ్వాన్స్ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ డిసెంబర్ 25వ తేదీన ఎవ్వరి ఇళ్ళల్లో వారు క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని దానికి ముందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రతి జిల్లాలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మానవ జాతిని రక్షించడానికి ఏసుక్రీస్తు మానవ రూపంలో వచ్చారని, తద్వారా దేవుడికి మను షుల పట్ల ఉన్న ప్రేమ తెలియచేస్తుంది అని తెలిపారు.. ఏసుక్రీస్తు పుట్టుక ఒక గొప్ప చరిత్ర అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల ప్రేమతో వ్యవహరిస్తే ఈ లోకంలో ప్రతి ఒక్కరూ చాలా సంతోషంగా ఉంటారని జిల్లా కలెక్టర్ పేర్కొ న్నారు. మనుషులు అందరూ మంచి ప్రవర్తనతో,సోదర భావంతో ఉండాలన్నారు. చీకటిని పారద్రోలి వెలుగులు నింపడమే క్యాండిల్ లైట్ ఉద్దేశమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ. క్రిస్మస్ పండుగ అంటే అహింస, శాంతి, ప్రేమమయమన్నారు. ముందస్తుగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలా జీవించాలి, ఎదుటివారితో ఎలా వ్యవహరించాలి, ఆపదలో ఉన్నవారిని ఎలా ఆదుకోవాలి అనే విషయాలను మనం బైబిల్ ద్వారా నేర్చుకుంటామని ఆ విషయాలు అని కూడ మనం జీవితంలో పాటిస్తే జీవితంలో సంతోషంగా ఉంటామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేకి శాలువలు కప్పి, బైబిల్ ప్రధానం చేశారు. తర్వాత క్యాండిల్ లైట్ వెలిగించి, క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అప్పలకొండ, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ పర్వీన్, బి సి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహబూబ్ బాషా, మెప్మా పిడి నాగశివ లీల, వివిధ శాఖల అధికారులు,చర్చి ఉపాసకులు, క్రైస్తవ సోదర, సోదరీమనులు,ఎస్సీ,ఎస్టీ,బిసివసతిగృహాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయం నందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపిఓ రామన్న ఆధ్వర్యంలో మంగళవారం

సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా సీఎస్ఐ పాస్టర్ మనోహర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సెమి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ మాట్లాడుతూ లోక కళ్యాణ నిమిత్తం యేసుక్రీస్తు లోకంలో మనుష్య కుమారునిగా జన్మించారని తెలిపారు. యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయ మన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల ఎడల ప్రేమ, దయ, జాలి కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పరమేష్, ఎంపీడీఓ వెంకట రమణప్ప, ఏపిఓ రామన్న, నాయకులు గజేంద్ర రెడ్డి, పూజారి ఈరన్న, తిక్కన్న,ముక్కరన్న, అర్లప్ప, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా దేవర మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మమ్మ అవ్వ గ్రామ దేవత మహోత్సవం బుధ వారం ఘనంగా జరిగింది. తెల్లవారు జామున నుండి అవ్వ నూతన విగ్రహాలను గ్రామంలో ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవ్వ దేవాలయంలో నూతనంగా తయారు చేసిన ఉత్సవ మూర్తులను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠిం చారు. శ్రీలక్ష్మమ్మ అవ్వకు ఆకుపూజ, కుంకు మార్చన, పంచామృతాభిషేకంలతో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని భక్తులు తమ ఇళ్లను ప్రత్యేక కుంభాలతో ఊరేగుతూ ప్రత్యేక నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. గ్రామంలోని కొంత మంది భక్తులు తమ ఇళ్ల నుండి కందనాతి గ్రామంలో వెలసిన శ్రీమారెమ్మ అవ్వకు ప్రత్యేక కుంభాలతో ఊరేగింపుగా వెళ్లారు. దేవర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శ్రీనివాసులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ చంద్రకళ, వైసీపీ నేత యంకప్పస్వామి, గ్రామ పెద్దలు రాముడు, వెంకటరెడ్డి, అంపయ్య, యంకప్ప, శ్రీరాముడు,హనుమంతు,అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డిఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - పత్తికొండ : పత్తికొండ సబ్ డివిజన్ డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులకు పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ, ఎప్పు డు కప్పుడు నేరస్తులపై నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో రాత్రిపూట గస్తీ పెంచాలని, క్రైమ్ పై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, టౌన్ సిఐ మురళి, దేవనకొండ, మద్దికెర, తుగ్గలి ఎస్ఐలు, భూపాల్, రామాంజనేయులు, మల్లికార్జున పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

విశాలాంధ్ర - ఆదోని : ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థిని

విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైకాపా ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ యువ నాయకుడు జయ మనోజ్ రెడ్డి హామీ ఇచ్చారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక అక్షర శ్రీ పాఠశాలలో జరిగిన ఆదోని జోనల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ముందుగా సీఎం జన్మదిన వేడుకల్లో భాగంగా చిన్నారితో కేకే కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు క్రీడ పోటీలు నిర్వహించాలని, ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు అన్నివేళలా వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందు ఉంటానని అన్నారు. వైకాపా పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రక్తదాన శిబిరంలో దాదాపు 400 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. వైకాపా సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు సన్నీ, అక్షర శ్రీ పాఠశాల యాజమాన్య సభ్యులు సుధాకర్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి, కిడ్డీస్ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, శ్రీవిద్య పాఠశాల డైరెక్టర్ వినోద్ రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజ్ అహ్మద్, వసీం, బాలాజీ, చిన్న, నాయకులు మల్లికార్జున, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సిబెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పెండింగులో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డిఓ హరిప్రసాద్

అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు మరియు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో హరిప్రసాద్ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గృహాలను గుర్తించి లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిజిటల్ అసిస్టెంట్లు మరియు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. తహసిల్దార్ శివశంకర్ నాయక్ మరియు మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు డిజిటల్ అసిస్టెంట్లు ,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ సూరపు రాజు విజయ్ కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం స్థానిక బిర్లా గేట్ జగదీష్ మాల్‌లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ 50వపుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన నాయకులు కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు. దేశ రాజకీయల్లో జగన్‌ది ఆదర్శవంతమైన స్థానమని, నాడు చంద్రబాబు, సోనియాగాంధీలు వ్యవస్థలను మేనేజ్ చేసి జగన్ కు అనేక ఇబ్బందులు కల్గిం చారని, అయినా వాటిని జగన్ సమర్థవంతంగా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పని చేస్తున్నారని, ఆయన వ్యక్తిత్వంతో పార్టీ ఇప్పటికి బలంగా నిలబడిందన్నారు.కార్యక్రమంలో ఎర్రి స్వామి, రాఘవేంద్ర, లక్ష్మన్న, మద్దయ్య, మద్దిలేటి,సుంకన్న, మధు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.మేయర్ క్యాంప్ కార్యాలయంలో: స్థానిక మేయర్ క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కర్నూలు నంద్యాల జిల్లాల అధ్యక్షులు బివై రామయ్య కాటసాని రాంభూపాల్ రెడ్డిలు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వైయస్ జగన్ 50వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచాతో కేక్ కట్ చేసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు సత్యనారణమ్మ, ఎస్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, స్టాండింగ్ సభ్యులు వైజ అరుణ, సాన శ్రీనువాసులు, కార్పొరేటర్లు లక్ష్మిరెడ్డి, విక్రమసింహా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మికాంత రెడ్డి, జయరాముడు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్రంలో ప్రజందరూ భద్రత, భరోసాతో జీవిస్తున్నారని, మనందరినీ సంతోషంగా చూసుకునే బాధ్యత కల్గిన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కుడా చైర్మన్ కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోడుమురు పట్టణంలో స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మంటపంలో బుధవారం జెడ్పీటీసీ రఘునాథరెడ్డి, సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహంచారు. వేడుకలకు కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జగనన్న పుట్టిన రోజు కేకును వైకాపా నాయకుల మధ్య కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.అంతకు ముందు మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో హర్ష యూత్ సభ్యులు పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.సీఎం జన్మదిన వేడుకలను పురస్కరించు కుని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు,రవికుమార్ రెడ్డి,తేనేశ్వరరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మాధులు,మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, వేణు గోపాల్ రెడ్డి,లింగన్న,రాఘవేంద్ర, లింగమయ్య,మాజీ మండల ఉపాధ్యక్షుడు నాగార్జున,బైన్దొడ్డి హనుమంతు, జగదీష్, శీను గిడ్డయ్య,మద్దిలేటి, ఈరన్న, వెంకటేష్,శ్యామ్,సురేష్,మాసూమ్,కట్టెల శీను,వార్డ్ సభ్యులు ఆకుల రవీంద్ర నాథ్, వీర,ఎం.విష్ణుదాస్, టైలర్ రాజు,కౌలుట్ల,గుంటెప్ప పాల్గొన్నారు.

కోసిగిలో

పత్తికొండలో

సి.బెళగల్‌లో

క్రిష్ణగిరిలో

ఆస్పరిలో

కర్నూలు లీగల్‌లో

చిప్పగిరిలో

హొళగుందలో